

సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

మంగళవారం,16 సెప్టెంబర్ 2025

8 పేజీలు


# అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- పిజిఆర్‌యస్‌లో అందిన అర్జీలు 268 : జేసి ధాత్రిరెడ్డి**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా స్థాయీ అధికారులతో జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి నిర్వహించారు.జిల్లాజాయింటు కలెక్టరు తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి యం. ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు,జడ్పీ సిఇవో యం.శ్రీహరి, నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాఫ్ , సర్వే ఎడి అన్సారీలు అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఈ రోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లాలో పలు ప్రాంతాలనుండి వచ్చిన అర్జీదారులు నుండి 268 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని తెలిపారు.ప్రజా సమస్యలు పరిష్కారంపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నందున జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువు లోగా త్వరితగతిన, సత్వరపరిష్కారచర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబంధిత శాఖలకు ఎండార్స్‌చేసి పంపాలని ఆదేశించారు.

**- అందిన అర్జీలలో కొన్ని -** ఏలూరు తూర్పువీధికి చెందిన ఏ.చంద్రశేఖర్,జి.వినోద్‌కుమార్, కె.నాగేంద్ర మరో ముగ్గురు.అదాని గ్రూపు

- తరువాయి 2లో..

# జిల్లా కలెక్టర్ల సదస్సులో వెట్రి సెల్వి ,నాగరాణి





**విజయవాడ/ఏలూరు,ఉమ్మడి ప.గో.జిల్లా సూర్య బ్యూరో :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన విజయవాడలో సోమవారం ప్రారంభమైన 2రోజుల జిల్లా కలెక్టర్ల సదస్సులో ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హాజరయ్యారు.ఈసదస్సు మంగళవారం కూడా జరగనుంది. సాంప్రదాయబద్ధంగా రెండోరోజు జరిగే సమావేశంలో జాయింట్ కలెక్టర్లు, ఎస్పీలు కూడా ఈ సదస్సుకు హాజరు అయ్యేఅవకాశాలు ఉన్నాయి.

# జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి బదిలీ

**- ఏపీ ఇన్నోవేషన్ హబ్ సీఈఓగా నూతన భాధ్యతలు**



**ఏలూరు,ఉమ్మడి ప.గో.జిల్లా సూర్య బ్యూరో :** ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి ని రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. సోమవారం కొందరు ఐఎఎస్ అధికారులను బదిలీ చేశారు. అందులో భాగంగా ఏలూరు జిల్లా జెసి ధాత్రి రెడ్డిని ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ ఆధ్వర్యంలోని రతన్ టాటా ఇన్నోవేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) గా బదిలీ చేసింది. కాగా రాత్రి రెడ్డి ఏలూరులో బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఇప్పటివరకు పౌరసరఫరాలశాఖను పటిష్టం చేయడమే కాకుండా,ప్రజలకు నిరంతరం నిత్యవసరాలు సక్రమంగా అందించడంలోను ధాన్యం సేకరణ, రైతులకు

- తరువాయి 2లో..

# నరసాపురంలో చెత్త సమస్య - డంపింగ్ యార్డ్ ఎక్కడ పెట్టాలి ?

**- అధికారులకు ప్రాణ సంకటంగా మారిన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు**

**- మా ప్రాంతంలో వద్దు అంటూ రోడ్ ఎక్కుతున్న ప్రజలు**





**నర్సాపురం,మేజర్‌న్యూస్:** సుమారు 65వేలు జనాభా కలిగిన నరసాపురం మున్సిపాలిటీలో డంపింగ్ యార్డ్ నిర్వహణ అధికారులకు ప్రాణ సంకటంగా మారింది. ఇప్పటివరకు పట్టణంలోని 31 వార్డులు, వ్యాపార సంస్థల నుండి ప్రతిరోజు వచ్చే చెత్తను గోదావరి గట్టున స్మశాన వాటికలో వేసేవారు. వర్షం వచ్చినప్పుడు,చెత్తఎక్కువఅయినప్పుడు గోదావరిలోకి జారుకునేది. గోదావరి జలాలు కలుషితమై మత్స్య సంపద నాశనం అవుతుందని మత్స్యకార సంఘాలు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న గత్యంతరం లేక అక్కడే వేసేవారు. గతంలో మండలంలోని వేముల దీవి ఈస్ట్ పంచాయతీలో ఐదు ఎకరాల స్థలం కొని అక్కడ చెత్తనువేసేందుకు అధికారులు ప్రయత్నించారు.ఆగ్రామస్తులంతా రోడ్డెక్కి ఆందోళనకు దిగారు.పట్టణంలో నుంచి వెళ్లిన చెత్తలారీలను అడ్డుకున్నారు. దీంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చింది.మరలాగోదావరి ఒడ్డునవేయటం మొదలు పెట్టారు. ఇది ఎన్నోఏళ్లుగా చర్చనీయాంశంగానే మిగిలిపోయింది.అనంతరంరుస్తుంబాధ పంచాయతీ మండవారి గరువులో రూ3 కోట్లతో నాలుగు ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేశారు. చెత్తను అక్కడ వేసేందుకు ప్రయత్నం

- తరువాయి 2లో..

# పేద మధ్య తరగతి వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- 83 మందికి రూ.32 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి 'నిమ్మల'**





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**రాష్ట్రంలో పేద మధ్య తరగతి వర్గాల సంక్షేమమేధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, మంచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.పాలకొల్లులోని కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పేద మధ్యతరగతి వర్గాల 83 మందికి వైద్య సాయంగా 32 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కూటమి నాయకులతో కలిసి ఆయన అందజేశారు.ఈసందర్భంగామంత్రి రామానాయుడు మాట్లాడుతూ పేదమధ్యతరగతి వర్గాలు ఆరోగ్యవంతంగా సంతోషంగా ఉండాలని ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎంఆర్ఎఫ్‌ను పునరుద్ధరించి ఎంతోమందికి వైద్యసాయం అందిస్తున్నారన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలోనే వారం వారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వైద్యసాయంగా 14 నెలల్లో 6కోట్ల 81 లక్షలు అందజేశామన్నారు. వైద్య సాయం కోసం ఒక్కసారి దరఖాస్తు చేసుకుంటే ఎటువంటి కష్టం లేకుండా పిలిచి అందిస్తున్నామని చెప్పారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకువెళ్లాడని,14 లక్షల కోట్ల అప్పు అప్పుచేసి ప్రతిమనిషి పైన రెండు లక్షల నలభై వేలు భారం మోపాడన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్

- తరువాయి 2లో..

# అపార్ట్మెంట్ పై నుండి కిందపడిన భవన నిర్మాణ కార్మికురాలు మృతి

## - మృతి చెందుతున్న భవన నిర్మాణ నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు భరోసా కరువు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడలో సాంబమూర్తి నగర్ ఆదిత్య డిగ్రీ కాలేజ్ ఎదురువీధిలో న్యూ కన్‌స్ట్రక్షన్ అపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న రాయితి దుర్గ అనే భవన నిర్మాణ కార్మికురాలు ప్రమాదవశాత్తు మెట్ల పైనుండి కిందపడి మృతి చెందడం జరిగింది. ఆమెకు నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబం, పేట ప్రజలు, అధికార ప్రతినిధులు భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ నిరసనలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అనుబంధ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల బ్రతుకులకు భరోసా కరువైందని, భవన నిర్మాణ కార్మికుల ప్రాణాలకు విలువ లేకుండా ఉందని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, ఈ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు అమలు చేస్తామని భవన నిర్మాణ కార్మికులుగా హామీ ఇచ్చిందని అధికారంలోకి వచ్చి సంవత్సరం ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటికీ సంక్షేమ బోర్డు అమలు చేయలేదని, ఈ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని ప్రసాద్ అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో పని ప్రదేశాల్లో ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షలు యాక్సిడెంట్ క్లెయిమ్ మంజూరు అవుతుందని, అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తు మృతి చెందితే 10 లక్షల రూపాయలు సంక్షేమ బోర్డు ద్వారా చెల్లించాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణ కార్మికుల మృతుల పట్ల నిర్లక్ష్యం మొండి వైఖరి విడనాడి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పున ప్రారంభించాలని, సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికులను ప్రాణాలకు భరోసా కల్పించి వారిని ఆదుకోవాలని, బాధిత కుటుంబానికి నష్టపరహారం చెల్లించాలని ప్రసాద్ అన్నారు.

## పేద మధ్య తరగతి వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

మొదటిపేజి తరువాయి

హామీలన్నిటిని నెరవేర్చిన ఘనత చంద్రబాబుదే అన్నారు. తల్లికి వందనం, అన్నా క్యాంటీన్లు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు,ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 20వేలు సాయం,పెన్షన్ల పెంపుఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రధానంగా డీఎస్సీ ద్వారా 16వేలఉపాధ్యాయపోస్టులను నియమిస్తున్నట్లు తెలిపారు.

ఈకార్యక్రమంలో కూటమి గండేటి వెంకటేశ్వర రావు,ధనాన్ని ప్రకాష్ మందాడి అవినాష్ మహమ్మద్ జానీ అల్లం తాతాజీ పొట్నూరి శ్రీనివాస్ జగ్రోత్ రాంబాబు, జనసేన నాయకులు ఉన్నమట్ల ప్రేమ్ కుమార్ సెడగం సూరి మామిడి శెట్టి పెద్దిరాజు పాముల రజిని కోడి విజయభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎదుగుదల సమస్యలు ఎదుర్కొంటున్న మా కుమార్తెకు పింఛన్ ఇప్పించండి



కాకినాడ, మేజర్ న్యూస్ : వయసు ఆరున్నర ఏళ్లయినా ఆరు నెలల పాప మాదిరిగా శరీరం పెరుగుదల లేకపోవడంతో తమ కుమార్తె లక్ష్మీపూర్ణకు విభిన్న ప్రతిభావంతుల పింఛన్ అందించి ఆదుకోవాలని తల్లిదండ్రులు మల్లెల దుర్గాదేవి, అప్పారావులు వేడుకున్నారు. సోమవారం చిన్నారి లక్ష్మీపూర్ణతో కలిసి కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ కార్యక్రమానికి దుర్గాదేవి, అప్పారావులు వచ్చారు. తమది రంగంపేట మండలం దొడ్డిగుంట గ్రామమని, బ్రతుకు దెరువు నిమిత్తం కాకినాడ ప్రాంతానికి వాచ్మెన్ పనులు చేసుకునేందుకు వలస వచ్చామన్నారు. పింఛన్ నిమిత్తం వివిధ కార్యాలయాలకు తిరిగామని, న్యాయం జరగలేదని అందువల్ల చిన్నారి లక్ష్మీపూర్ణకు విభిన్న ప్రతిభావంతుల కోటాలో పింఛన్ అందించాలని కోరారు. పింఛన్ విషయంపై వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందించగా చిన్నారి లక్ష్మీపూర్ణకు పింఛను అందించి న్యాయం చేస్తామని అధికారులు చెప్పినట్లుగా తల్లిదండ్రులు దుర్గాదేవి, అప్పారావులు తెలిపారు.

# అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో ఘనంగా ఇంజనీర్స్ డే



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో సోమవారం ఇంజనీర్స్ డే ని ఘనంగా నిర్వహించారు. గోదారిగుంట, కాకినాడలోని ఎన్‌బీఆర్ కన్‌స్ట్రక్షన్స్ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భములో ఇంజి. నల్లం భాస్కరరావుని క్లబ్ అధ్యక్షుడు అల్లై. యాళ్ళ రత్నరావు శాలువా, పూలమాల మరియు మెమెంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధ్యక్షుడు అల్లై. యాళ్ళ రత్నరావు భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఈ వేడుక నిర్వహించామని, ఆయన భారతదేశ మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక ప్రణాళికలో విశేష కృషి చేశారని అన్నారు. ముఖ్య అతిథి పీడీజీ అల్లై. కొవ్వూరి మునిరెడ్డి మాట్లాడుతూ "సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారు కేవలం ఇంజనీర్ మాత్రమే కాకుండా, దూరదృష్టి కలిగిన దేశనాయకుడు కూడా. ఆయన ఆలోచనలు, ప్రణాళికలు నేటి భారత అభివృద్ధికి పునాది. మన సమాజానికి ఇంజనీర్లు ఎంత అవసరమో ప్రతి ఒక్కరూ గుర్తించాలి. రోడ్లు, వంతెనలు, ఆనకట్టలు, పట్టణ ప్రణాళిక %-% ఇవన్నీ దేశ ప్రగతికి ఆధారం. నేటి యువ ఇంజనీర్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, పర్యావరణ పరిరక్షణతో కూడిన అభివృద్ధికి కృషి చేయాలి. ఇలాంటి ఇంజనీర్లను గౌరవించడం అంటే సమాజానికి వారు చేస్తున్న సేవలను గుర్తించడం" అని అన్నారు.

సత్కారానికి స్పందించిన ఇంజి. నల్లం భాస్కరరావు మాట్లాడుతూ "నన్ను అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ గౌరవించడం చాలా ఆనందంగా ఉంది. ఇంజనీర్ అనేది కేవలం వృత్తి కాదు, సమాజానికి సేవ చేసే ఒక బాధ్యత. సర్ విశ్వేశ్వరయ్య చూపిన మార్గం ప్రతి ఇంజనీర్ అనుసరించాల్సినది. నేటి యువ ఇంజనీర్లు కొత్త ఆలోచనలతో, సాంకేతికతతో దేశ అభివృద్ధికి తోడ్పడాలి. భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టులు, సృజనాత్మక నిర్మాణాలు జరగాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లై. కుడిపూడి వెంకటేశ్వరరావు, క్లబ్ కోశాధికారి అల్లై. దామిశెట్టి శ్రీనివాసరావు, సత్య, దుర్గాప్రసాద్, లక్ష్మి, శ్రావంతి మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

మొదటిపేజి తరువాయి

స్మార్టు మీటర్లు ఏలూరు డివిజన్ నందు జూనియర్ ఇంజనీర్లు,సూపర్ వైజరులుగా పని చేసి యున్నాము. జూన్ 19వ తేదీన క్లాజ్ 11అనే కారణం చేత ఉద్యోగం నుండి డిస్ కంటిన్యూ చేశారు. పనిచేసిన కాలానికి ఎక్స్పీరియన్స్ , సత్ప్రవర్తన సర్టిఫికెటుగాని ఈ రోజు వరకు ఇవ్వలేదు. వేరే జాబుకు అప్లై చేసుకోవడాని చాలా ఇబ్బందులు పడుచున్నాము. స్వయంగా కలుగచేసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు, చింతలపూడి మండలం శెట్టివారిగూడెం చెందిన విశ్వనాథ శ్రీనివాసరావు గ్రీన్ ఫీల్డ్ హైవే కొరకు సేకరించిన భూములలో నా బోరు బావికి నష్టపరిహారం చెల్లించాలని అర్జీని ఇచ్చారు, పెదపాడు మండలం గోగులపాడు చెందిన పెనుమత్స పృధ్వీరాజు నా భూమి 186/1 సర్వేలో 18 సెంట్లు భూమికి సర్వేచేసి, హద్దులు నిర్ణయించాలని కోరారు, బుట్టాయిగూడెం మండలం అచ్చియ్యపాలెం చెందిన చోడెం సత్యనారాయణ నాకు ఫ్యామిలీ సర్టిఫికెటు ఇప్పించాలని అర్జీని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు సూపరిండెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి బదిలీ

మొదటిపేజి తరువాయి

నిధులు విడుదల విషయాలలోనూ,ఏజెన్సీలో వరదల సమయాలలోనూ కీలక భూమిక పోషించారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వితో సమన్వయంతో, జిల్లా అధికారుల సహకారంతో ఎంతో చురుకుగా,మరెంతో కష్టపడి జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేశారు. ప్రజా ప్రతినిధులతో, ప్రజా సంఘాలతో కూడా తనదైన శైలిలో పనిచేసి పలువురి మన్ననలు పొందారు.ధాత్రి రెడ్డి భర్త, కె.ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు జిల్లా పోలీస్ సూపరి టిండంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న సంగతి విధితమే.

## నరసాపురంలో చెత్త సమస్య -డంపింగ్ యార్డ్ ఎక్కడ పెట్టాలి ?

మొదటిపేజి తరువాయి

చేయగా స్థానికులు రోడ్డెక్కి ఆందోళనకు దిగారు. మరల గోదావరి గట్టున తప్పలేదు. ఇటీవల పట్టణానికి చెందిన ఓసూరి దేవేంద్ర పనికర్ గోదావరి గట్టున చెత్త వేయడం వల్ల కాలుష్యం ఏర్పడి ప్రజలురోగాలబారిన పడుతు న్నారని, గోదావరి జలాలు కలుషితమై మత్స్య సంపద నాశనం అవుతుందని ఢిల్లీలోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేశారు. దీనిపై విచారణ చేసేందుకు ఢిల్లీ నుండి వివిధ శాఖలకు చెందిన అధికారులు ఈ ప్రాంతంలో పర్యటించి డంపింగ్ యార్డును తరలించాలని లేకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.స్థానిక ప్రజా ప్రతినిధులు,పెద్దలతో మాట్లాడి పట్టణంలోని 28వ వార్డులో తుంగపాటి చెరువు గట్టున ఉన్న మూడు ఎకరాల మున్సిపాలిటీ స్థలంలో చెత్తను వేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. రెండు లారీల చెత్తను కూడా తరలించారు. దీంతో అక్కడి ప్రజలు చెత్త వేయడం కుదరదు అంటూ అధికారులను అడ్డుకున్నారు.

ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మున్సిపల్ అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించి అక్కడి ప్రజలతో మాట్లాడారు. మీకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చెత్తను రీసైకిలింగ్ చేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న దళితులంతా కలిసి స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర ఆందోళనకు దిగారు. కొద్దిసేపు కాంపౌండ్ లో ధర్నా చేశారు. అనంతరం ఆర్డీవో దాసి రాజుకు వినతి పత్రం అందజేశారు. వీరంతా మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని నినాదాలు చేశారు. ప్రాణాలను హరించే డంపింగ్ యార్డ్ మాకొద్దు అంటూ ఆందోళన చేశారు. మున్సిపల్ కమిషనర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్పందించిన కమిషనర్ చెత్తను ఎక్కడ వేయాలి ? మీరే చెప్పండి అంటూ అక్కడికి చేరుకున్న ప్రజలను ప్రశ్నించారు. మీ అభ్యర్థనను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారమయ్యే అంతవరకు ఎవరు చెత్తను వారే కృత్రిమ ఎరువుగా మార్చుకోవాలని కమిషనర్ తెలిపారు.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ కు వినతి పత్రం

అందజేశారు. ఎక్కడ చెత్త వేసేందుకు ఏర్పాట్లు చేసిన అక్కడ ప్రజల నుండి వ్యతిరేకత వస్తూ ఉండటంతో అధికారులు దిక్కు తోచని స్థితికి చేరారు. భవిష్యత్తులో ఈ సమస్యను ఎలా అధిగమిస్తారో వేచి చూడాలి.

# యూరియా కొరతపై జిల్లా కాంగ్రెస్ నిరసన



**ఏలూరు,మేజర్ న్యూస్ :** యూరియాను బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తూ రైతుల ఆవేదన గురించి జాతీయ కాంగ్రెస్ పార్టీ శాఖ ఏలూరు జిల్లా కిసాన్ సెల్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రాష్ట్రంలో యూరియా కొరత వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులు దృష్ట్యా పంట నష్టపోయి రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు సంభవించే పరిస్థితికి అద్దం పడుతున్న కూటమి ప్రభుత్వ అసమర్థత పాలనకు నిరసనగా జాతీయ కాంగ్రెస్ పార్టీ నిరసన ద్వారా రైతుల ఆవేదనను ప్రభుత్వానికి ఈ ధర్నా నిరసన కార్యక్రమం ద్వారా హెచ్చరిస్తున్నామని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మద్దుకూరి బుచ్చి రాజు అన్నారు. ఈ నిరసనలు గ్రామ స్థాయి నుండి ఢిల్లీ వరకు తీసుకువెళతామని కాంగ్రెస్ పార్టీ తరఫున హెచ్చరిస్తున్నాం ఈ జిల్లాలో 300 ఖరీదు చేసే యూరియా బస్తాను వెయ్యి రూపాయలకి బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్న దళారులను మీడియా ద్వారా అరికట్టాలని రైతుల పక్షాన జాతీయ కాంగ్రెస్ పార్టీ కోరుతుందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు కే రాజారత్నం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్న రామచంద్ర రావు, మాజీ ఎమ్మెల్యే ఎలిజా,దెందులూరు ఇంచార్జ్ ఆలపాటి నరసింహమూర్తి,ఉంగుటూరు ఇంచార్జ్ పెద్దిరెడ్డి సుబ్బారావు, ఏలూరు టౌన్ కిసాన్ సెల్ అధ్యక్షులు కొమ్మన్న సాంబశివరావ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మద్దకొమ్మన సాంబశివరావు కోయిలగూడెం పట్టణ అధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ దండు బోయిన చంద్రశేఖర్ ఎక్స్ ఎంపిటిసి తమిర్చి వెంకటేష్ రంభ కిషోర్ సుంకర వెంకట సుబ్బా రావు, కార్యకర్తలు,శ్రేణులు,అభిమానులు రైతులు పాల్గొన్నారు.

## ఎన్.ఆర్.ఐ. కళాశాలలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి గోపాలపురం సమీపంలో ఉన్న ఎన్.ఆర్.ఐ. ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సోమవారం ఇంజనీర్స్ డేను, సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండ్స్ (బి.ఐ.యస్.), విజయవాడ బ్రాంచ్ సహకారంతో ఘనంగా నిర్వహించారు.. భారతదేశ నిర్మాణంలో ఆహర్నిశలు కృషిచేసిన భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఎన్.ఆర్.ఐ. కళాశాల ఛైర్మన్ డా. ఆర్. వెంట్రావు ఇంజనీరింగ్ రంగం సమాజ అభివృద్ధిలో చేసే కీలక పాత్రను విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ డా. సి.నాగభాస్కర్ సాంకేతిక విజ్ఞానంతోపాటు నైతిక విలువలు కలిగిన ఇంజనీర్లు సమాజానికి ఎంత అవసరమని విద్యార్థులను చైతన్య పరిచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రేమ సజని పట్నాల, డైరెక్టర్, బి.ఐ.యస్ విజయవాడ బ్రాంచి హాజరై విద్యార్థులు ప్రామాణిక నిబంధనలు పాటిస్తూ నూతన ఆవిష్కరణలు చేస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు.అకడమిక్ డైరెక్టర్ డా. జి. సాంబశివరావు, అడ్మిన్ డైరెక్టర్ డా డి. కైలాసరావు డైరెక్టర్ ఆఫ్ ప్లేస్మెంట్స్ డా.ఎన్.వి.సురేంద్రబాబు, సివిల్ విభాగాధిపతి పి.నరేంద్రబాబు తమ ప్రసంగాలతో విద్యార్థులకు దిశానిర్దేశం చేసారు.అదనంగా పరిపాలనా శాఖాధికారి ఎన్.మాధవరావు, బి.ఐ.యస్. స్టాండర్డ్స్ ప్రమోషన్ ఆఫీసర్ కృష్ణవీర్, బి.ఐ. యస్. స్టాండర్డ్స్ ఇన్చార్జ్ అండ్ ఐ.క్యూ. ఎ.సి. కో–ఆర్డినేటర్ ఆర్. విజయకృష్ణ, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ నూతన ఆవిష్కరణలతో ప్రాజెక్ట్ ఎక్స్పోలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రదర్శనలను ఎంపికచేసి విద్యార్థులకు వివిధ బహుమతులను అందజేసారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జెసిఐ ఆధ్వర్యంలో సాంప్రదాయ ఆటలు : బహుమతుల ప్రదానం



**నరసాపురం, మేజర్ న్యూస్:** స్థానిక చినమమిడిపల్లి హైస్కూల్లో జూనియర్ చాం బర్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు విద్యార్థులకుసంప్రదాయ ఆటలు నిర్వహించారు.సోమవారం బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికిజె సి ఐ జోన్ ప్రెసిడెంట్ భరత్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలలో నైపుణ్యం సాధించినప్పుడే జాతీయ అంతర్జాతీయ స్థాయికి చేరుకుంటారని అన్నారు.ఆటలు ఆడటం వల్ల క్రమశిక్షణ, ఆరోగ్యం, నైపుణ్యత మెరుగు పడుతుంద న్నారు.అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు, పతకాలు అందజేశారు.

సంస్థ ప్రెసిడెంట్ పెన్మెత్స వెంకట సుబ్బరాజు ఆధ్వర్యంలో చెస్,కోకో లాంటి సంప్రదాయ ఆటలు జరిగాయి.అనంతరం ముఖ్య అతిథిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు బి.సూర్య కుమారి,ఉపాధ్యాయలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్దాయిగుంట మోడల్ ప్రైమరీ స్కూల్కు సౌండ్ బాక్స్ వితరణ



**నూజివీడు ,మేజర్ న్యూస్ :** మర్రిబంధం గ్రామానికి చెందిన నూజివీడు మండల తెలుగుదేశంపార్టీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వజ్జా.రామారావు ఆర్థిక సహకారంతో ఆయన తల్లి అయిన వజ్జా సత్యవతి జ్ఞాపకార్థంగా మద్దాయిగుంట మోడల్ ప్రైమరీ స్కూల్ కొరకు 11 వేల రూపాయల విలువచేసే అహుజా సౌండ్ బాక్స్ ను పాఠశాల హెచ్ఎం తొమ్మండ్రు యువరాజు కి అందించడం జరిగింది. పాఠశాలలో వసతులు లేవని గ్రహించిన స్థానిక టిడిపి నాయకులు తిరుమరెడ్డి నాగరాజు సంధాన కర్త ద్వారా ఈ సౌండ్ బాక్స్ ను పాఠశాల కి సమకూర్చడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం తొమ్మండ్రు యువరాజు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం వజ్జా రామారావు చేస్తున్న సేవలు మరువలేమని తెలిపారు. ఎస్.ఎం.సి చైర్మన్ శివరామకృష్ణ మాట్లాడుతూ ,గ్రామంలో అభివృద్ధిలో కీలక భాగస్వామ్యగా వజ్జా.రామారావు ఉంటున్నారని తెలిపారు

జడ్పీహెచ్ఎస్ మద్దయికుంట హెచ్ఎం భాస్కరరావు మాట్లాడుతూ,పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించటంశు భపరిణామంగా కొనియాడారు. ఈ సందర్భంగా మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం తొమ్మండ్రు యువరాజు,జడ్పీహెచ్ఎస్ హెచ్.ఎం.డి భాస్కరరావు ఆధ్వర్యంలో పాఠశాలకు ఆర్థిక సహకారంతో సౌండ్ బాక్స్నిఅందించిన వజ్జా రామారావుని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం తొమ్మండ్రు యువరాజు, జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం డిభాస్కరరావు, పాఠశాల తల్లిదండ్రులు కమిటీ చైర్మన్ యర్రబాల శివరామకృష్ణ,గ్రామ టి.డి.పి నాయకులు,టి .నాగరాజు ,పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఆవిర్నేని.పద్మకర్ రావు ,పిశ్రీనివాసరావు,గ్రామ టిడిపి నాయకులు ఏనుగు.గణేష్, వి.భారత్,యం నాగేశ్వరరావు,గ్రామ జనసేననాయకులు ఆనంద్,,పాఠశాల ఉపాధ్యాయు లు పి.నాగేంద్ర రావు,కె.నవ్య ,జాన్సన్, భాస్కరరావు,డానియల్ ,ఎ.అనురాధ , జ్యోతి, జయప్రద తదితరులు పాల్గొన్నారు

## భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు చిరస్మరణీయం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఇరిగేషన్ డేటా కాంప్లెక్స్లో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164 జయంతి ని పురస్కరించుకుని 58వ ఇంజనీర్స్ డే కార్యక్రమాన్ని రాష్ట్ర ఇరిగేషన్ ఎన్జిఓఎస్ అసోసియేషన్ అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్,ఇంజనీర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించి విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలను కొనియడారు. బ్రిటిష్ ప్రభుత్వంలో మైసూర్ సంస్థానంలో దివాన్గా పనిచేస్తూ ఇంజనీర్ గా ప్రసిద్ధి చెంది కావేరి నది పై కృష్ణ రాజ సాగర్ ని నిర్మించి, నిజాం ప్రభుత్వంలో మూసి నదికి వరదల వచ్చినప్పుడు హైదరాబాద్ నగరం,మూసి నది పరివాహక ప్రాంతంలో వరద నివారణ చర్యలు. బంగాళాఖాతం వలన సముద్రంలో రాకాసి అలలు విశాఖపట్నం ప్రాంతాన్ని అతలాకుతలం చేస్తున్న పరిస్థి తుల్లో అక్కడకి వెళ్లి అలలు ఒడ్డు దాటి రాకుండా ప్రాణ రక్షణ. ఆస్తి రక్షణకి తనకున్న ఇంజనీరింగ్ పరిజ్ఞానంతో ప్రతిపాదనలు తయారు చేసిన గొప్ప ఇంజినీరని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో నీరు. ప్రగతి ఎస్ఇ వెంకటస్వామి.పోలవరం కుడి ప్రధాన కాల్వ డిప్యూటీ ఎస్ఇకె.రాజు.డీఈఈ పి.గనిరాజు,దేవరకొండ వెంకటేశ్వర్లు.జేఈఈలు దేవర రాజశేఖర్, మాధవరావు,ఎన్జీవో సంఘ నాయకులు నెరుసు రామారావు,సత్య భారతి.రిటైర్డ్ ఇంజినీర్లు రేవు సతీశ్ కుమార్,ముక్కామల కృష్ణా రావు, వై.శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కన్నబాబుతో వైసిపి మహిళా నేత జయసరిత భేటీ



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** కాకినాడలోని మాజీ మంత్రి కురసాల కన్నబాబు ని మర్యాద పూర్వకంగా కలిసి చర్చించిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి,కాకినాడ జిల్లా మహిళా విభాగం ఇంఛార్జి కర్రి జయ సరిత,ఈ సందర్భంగా ఆమె తెలిపిన వివరాలు గ్రామ,వార్డ్, మండల కమిటీ, జిల్లా కమిటీలు గురించి చర్చించి సహకరించాలని కోరిన నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ దేవా రాజేష్ ,జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు వీరా మల్లిఖార్జున, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు రేపాక శివ కుమార్ , యువసేన మహిళా అధ్యక్షురాలు రొక్కాల మేరీ,పసుపులేటి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 365 రోజులు అన్న క్యాంటీన్ నిర్వహించాలి

**– ఆదరణ ట్రస్ట్ చైర్మన్ భగవాన్**



**నరసాపురం,మేజర్ న్యూస్ :** అన్న క్యాంటీన్లను ఆదివారం, వివిధ పబ్లిక్ సెలవు దినాల్లో మూసి వేయడం వల్ల పరిసర ప్రాంతాల్లో ఉన్న యాచకులు, పేదలు ఆకలి తో పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, 365 రోజులు అన్న క్యాంటీన్లను నిర్వహించాలని కోరుతూ నర్సాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ డివిజనల్ అధికారి దాసి రాజుకు ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొడ్డు కృష్ణ భగవాన్ వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక్కొక్క అన్న క్యాంటీన్ ద్వారా వందలాది మంది రూ 5 లకే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి పూటలో భోజనాలను తీసుకు ంటూ ఆకలి బాధలను తీర్చుకుంటున్నారని తెలిపారు. అయితే వారంలో 6 రోజులు మాత్రమే అల్పాహారాన్ని, భోజనాన్ని అందిస్తూ ఆదివారం, పబ్లిక్ సెలవు దినాల్లో అన్న క్యాంటీన్లను మూసివేయడం వల్ల చాలామంది ఆకలితో అలమటిస్తూ పస్తులు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదిలో 365 రోజులు పేదలకు, యాచకులకు రూ 5 లకే అల్పాహారాన్ని, భోజనాన్ని ప్రభుత్వం అందించే విధంగా కృషి చేయాలని ఆర్డీవో రాజును భగవాన్ కోరారు.

# టీ నర్సాపురంలో అధ్వానంగా తయారైన రోడ్లు మరమ్మత్తులు చేయాలి





**– పిజిఆర్ఎస్‌లో వినతి పత్రాలు అందజేసిన సామాజిక కార్యకర్తలు**

**టీ.నర్సాపురం,మేజర్ న్యూస్ :** అధ్వానంగా తయారైన టీ.నర్సాపురం అంబేద్కర్ సెంటర్ నుండి సినిమా హాల్ వరకు రోడ్డు అభివృద్ధి చేయాలని కోరుతూ టి.నరసాపురానికి చెందిన సామాజిక కార్యకర్తలు సోమవారం మండల కేంద్రం టీ నర్సాపురం ఎంపీడీవో కార్యాలయం,తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎంపీడీవో నగరాజ కుమారికి,తహశీల్దార్ తోట సాయిబాబాకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త యస్‌డి నాసర్ పాషా మాట్లాడుతూ మండల కేంద్రం టీ.నర్సాపురం అంబేద్కర్ సెంటర్ నుండి బంధం చర్ల రోడ్డులో సినిమా హాల్ సెంటర్ వరకు రోడ్డు అద్వానంగా తయారయిందనీ డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక వర్షపునీరు మూడు అడుగులకు పైగా (గుంతలలో) రోడ్డుపై నిలిచి పంట కాలువను తలపిస్తోందని వివరించారు. ఈరోడ్డులో వాహనాల సంగతి సరేసరి ప్రజల కాలినడక కూడాఇబ్బంది అవుతున్నపరిస్థితిని వివరించారు. తూర్పు గూడెం,గండిగూడెం,కొరివిగూడెం,బంధం చర్ల , కే జగ్గవరం, అల్లం చర్ల, కొత్తగూడెం,తెడ్లెం, జీలకర్రగూడెం,కామవరపుకోట కు చెందిన ప్రజలు ఈ రహ దారి గుండానే ప్రయాణించాల్సి ఉందనీ ఈఅంశంపై ఇప్పటికే పలుమార్లు ప్రజా ప్రతినిధులకుఅధికారులకువినతిపత్రాలు అందజేశామని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి తగు చర్యలు చేపట్టాలని ఈ ప్రక్రియ జాప్యం అనుకుంటే అప్పటివరకు తగు మెటీరియల్‌తో తాత్కాలిక మరమ్మత్తులైనా చేయాలని మండల ప్రజల తరఫున ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జమీల బేగం, సామాజిక కార్యకర్తలు కొరివి వెంకటేశ్వరరావు,కొరివి నాగేశ్వరరావు, పింగుల మధు, రెడ్డి శ్రీనివాస్, బొడ్డపాటి రమేష్, నార్లపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వలస గిరిజనులకు వసతులు కల్పించాలి : సిపిఐ




**కుక్కునూరు,మేజర్ న్యూస్:** విలీన మండలం కుక్కునూరు ఏజెన్సీ ప్రాంతంలోని వలస గిరిజనులకు మెరుగైన వసతులు కల్పించాలని సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె.లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో వలస గిరిజనులు సోమవారం కుక్కునూరు ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ పొట్టకూటి కోసం సొంత రాష్ట్రం నుంచి వలస వచ్చిన గిరిజనులను ఇక్కడి ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. 20 ఏళ్ల నుంచి ఇక్కడే ఉంటున్నా వారికి కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వడంలో పాలకులు, అధికారులు ఎందుకు పట్టించు కోకుండా జాప్యమెందుకు చేస్తున్నారని వ్యక్తం చేశారు. కులధ్రువీకరణ లేకపోవడంతో అర్హులైన వలస గిరిజనలు ఉద్యోగాలు కోల్పోతున్నారని ఆయన వాపోయారు. వలస గిరిజన గ్రామాల్లో రహదారుల సౌకర్యం లేక గర్భిణీలు ప్రసవం కోసం పడరాని పాట్లు పడుతున్నారని తెలిపారు. ఇంకా నేటికి డోలీలతోనే గర్భిణీలను ఆసుపత్రికి తరలించడం వంటివి సంఘటనల పట్ల ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని కోరారు. వలస గిరిజనుల గ్రామాలకు రహదారులు, మెరుగైన వైద్యం, విద్య అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సోడే.నాగేష్,రమేష్, మారయ్య, శ్రీను,మడకం. భీమయ్య, సోడే.ఇరమయ్య, మడకం.ఇరుమ, మడకం. కోసయ్య, సోనా.దూలయ్య తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే బాలరాజు

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచించారు. కొండ వాగుల తీవ్రత కొన సాగుతున్నందున వ్యవసాయ పనుల కోసం వెళ్లే రైతులు, కూలీలు, ప్రయాణాలు చేసే వారు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వర్షాలు తగ్గే వరకు బయటకు వెళ్ళవద్దని ప్రజలకు సూచించారు. వర్షాలు పడే సమయంలో పిడుగులతో ప్రమాదం జరగవచ్చని జాగ్రత్తలు వహించాలన్నారు. ప్రాణం చాలా విలువైనదని ప్రతి ఒక్కరూ అప్రమత్తత ఎంతో అవసరమని అన్నారు. విపత్తు సంభవిస్తే తనను, అధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# హిందీ భాషాభివృద్ధికి పిన్నింటి సత్యనారాయణ అవిరళ కృషి

**– వ్యాసరచన,వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాజభాష హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక పవర్‌పేటలోని హిందీ నికేతన్‌లో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు హిందీ వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేసినట్లు హిందీ నికేతన్ కార్యదర్శి పి.కవితా కుమారి తెలిపారు. ఈ పోటీలలో మొత్తం 121 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ముందుగా సంస్థ వ్యవస్థాపకులు పిన్నింటి సత్య నారాయణ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. హిందీ నికేతన్ అధ్యక్షులు వి.వెంకట స్వామి మాట్లాడుతూ హిందీ భాషా ప్రచారం దేశభక్తి కార్యక్రమం అన్న గాంధీ పిలుపు మేరకు సంస్థ వ్యవస్థాపకులు స్వర్గీయ పిన్నింటి సత్యనారాయణ అలహాబాద్ వెళ్లి భారతరత్న,మహా రచయిత పురుషోత్తం దాస్ టాండన్ వద్ద హిందీ విద్యను అభ్యసించి జీవితాంతం హిందీ భాషా ప్రచారానికే నా జీవితం అంకితమిస్తానని స్నాతకోత్సవ సభలో మాట ఇచ్చి 2 మే 1950న హిందీ నికేతన్ స్థాపించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ లేళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రముఖ హిందీ సాహిత్యకారుడుగా,నాగపూర్‌రంగస్థల హిందీ నాటక దర్శకుడిగా, నటుడిగా ,రేడియో ప్రసంగకుడిగా పిన్నింటి సత్య నారాయణ సేవలు ఎన్నటికీ మరువలేనివని వివరించారు. వ్యాసరచన పోటీలలో ప్రథమ, ద్వితీయ తృతీయ,ప్రోత్సాహక పురస్కారాలను సీనియర్స్ విభాగంలో వరుసగా కే.శ్రావణి,ఎం మహీధర్,పినాగచైతన్య,కెజగదీష్ పొందగా, జూనియర్స్ విభాగంలో వై పూర్ణిమా లలితా శ్రీ,ఎం.చరణ్ శ్రీహర్ష,ఎం సుప్రియ,ఎస్ వంశీ పొందారు. వక్తృత పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ,ప్రోత్సాహక పురస్కారాలను సీనియర్స్ విభాగంలో వరుసగా టీ కుసుమ,ఎన్ క్షీరజవల్లి,కే భువన,బి భవాని పొందగా,జూనియర్స్ విభాగంలో వైపూర్ణిమా లలితా శ్రీ,ఎస్‌హనీ వర్షిత,ఎం వినయ సాయి,జి అభినవ్ పొందారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా పిఎం మోహన్ కుమార్,వై నాగరాజు,టి రామారావు వ్యవహరించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు, హిందీ పండితులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఏడుగురికి రూ.22వేలు జరిమానా



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ,డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ఆదేశాల పై ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన పై ఏలూరు పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 12వ తేది ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు వారి సిబ్బంది పాత బస్టాండ్ వద్ద నిర్వహించిన 'డ్రంక్ అండ్ డ్రైవ్' తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఏడుగురిపై కేసు నమోదు చేశారు. సోమవారం ఏడుగురు నిందితులను ఏలూరు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచాగ మేజిస్ట్రేట్ కె.వి.ఆర్.మహేశ్వరి,నిందితులపై దాఖలు చేసిన ఛార్జిషీట్‌లను పరిశీలించి తీర్పు వెలువరించారు. రీడింగ్ అధికంగా వచ్చిన ఒకరికి రూ.4,వేలు మిగిలిన ఆరుగురికి ఒక్కొక్కరికి 3వేలు చొప్పున జరిమానా విధించారు. మొత్తం 7 కేసులకు కలిపి రూ.22వేలు జరిమానాను మేజిస్ట్రేట్ విధించారు. ఈ చర్య ద్వారా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన శిక్షలు, జరిమానాలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని పోలీసులు మరోసారి హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని హెచ్చరించారు.

## కస్తూరిబా హైస్కూల్ హెచ్‌ఎంకు సత్కారం



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** హిందీ భాషా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కస్తూరిబా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నల్లంరాజును టైలర్ హై స్కూల్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. సోమవారం స్థానిక టైలర్ హై స్కూల్లో జరిగిన ఈ కార్యక్రమంలో రాజు మాట్లాడుతూ హిందీ భాష ప్రాధాన్యతను వివరించారు. హిందీ నేర్చుకున్న వారు ప్రపంచ స్థాయిలో ఏ దేశంలోనైనా మనుగడ సాగించవచ్చునని అన్నారు. అక్కడ ప్రాంతీయ భాషలతో పాటు ఎక్కువ మందికి హిందీ భాష పై పట్టు ఉంటుం దని ఆయన అన్నారు. విద్యార్థులందరూ హిందీ నేర్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజుతో పాటు చల్లా దామోదర్‌ను సత్కరించారు. వనిత క్లబ్ చైర్మన్ శిరిజనీడి రాజ్యలక్ష్మి, ఉదయ భాస్కర్, రామాంజనేయులు,ఐవి భాస్కరరావు, లావణ్య, రాధాకృష్ణ, గంగాధర్ పాల్గొన్నారు.

## లక్ష్యాన్ని ఎంచుకుని విద్యాభ్యాసం చేయాలి : యన్‌హెచ్‌పిడి శ్రీనివాస్



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని సీతారాంపురంలోగల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలోని సివిల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలోని మోక్ష గుండం విశ్వేశ్వరయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ ఎ ఐ) భారత ప్రభుత్వం ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు నిరంతరం కృషి పట్టుదల ఒక ఆశయాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా గొప్ప లక్షణాలను సాధించవచ్చని ఆయన తెలిపారు. సివిల్ విభాగమునకు ప్రాజెక్టుల విషయంలో తప్పనిసరిగా సహకారం అందిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో కాలేజీ చైర్మన్ కెవి సత్యనారాయణ, ట్రెజరర్ కె వెంకటేశ్వరస్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి,యం వి రామచంద్ర రావు, ప్రిన్సిపాల్ ఎస్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గోపీ చంద్, సివిల్ ఇంజనీర్ విభాగం జీవి ఎల్ ఎన్ మూర్తి, నేషనల్ హైవే డిపార్ట్మెంట్ ఇంజనీర్, సివిల్ డిపార్ట్మెంట్ హెచ్వోడీస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# టి.నర్సాపురంలో ఇంజనీర్లకు ఆత్మీయ సత్కారం






**– మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు అనన్యం : ఎంపీడీవో రాజకుమారి**

**టి.నర్సాపురం,మేజర్ న్యూస్** : ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా టీ నర్సాపురంలో సామాజిక సేవా కార్యకర్తల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ డి.సంపత్ కుమారి, గృహ నిర్మాణ సంస్థ వర్క్ ఇన్స్పెక్టర్ సొంగా రాజుని శాలువాలు, పూల మొక్కలతో ఘనంగా సత్కరించారు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు. టీ నర్సాపురం ఎంపీడీవో నగ రాజకుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఇంజనీర్ల దినోత్సవము సెప్టెంబరు 15వ తేదీన జరుపుకుంటున్నామని సుప్రసిద్ధ ఇంజనీర్ ,పండితుడు, ప్రముఖ అధికారి, 1912 నుండి 1919 వరకు మైసూర్ దివాన్ గా పనిచేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య (1861–1962) గౌరవార్థం, ఆయన పుట్టినరోజుని ఇంజనీర్ల దినోత్సవముగా జరుపుకుంటున్నామని వివరించారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్యకి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు యస్ డి నా సర్ పాషా, జమీల బేగం, కొరివి వెంకటేశ్వర రావు,కొరివి నాగేశ్వరరావు, పింగుల మధు, బొడ్డపాటి రమేష్, నార్లపాటి ప్రసాద్, ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగులు జి మణికుమారి ఏపీవోలు బి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సి ఓ కట్టప్ప, బి ఎఫ్ టి వెంకట్, పి శేఖర్ జూనియర్ అసిస్టెంట్ పి రఘు, సిహెచ్ హారిక సహాయకురాలు కుమారి తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలి కుంటు వ్యాక్సిన్ తప్పనిసరి



**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్ న్యూస్** : రైతులు పశువులకు గాలికుంటు నివారణ వ్యాక్సిన్ లను తప్పనిసరిగా వేయించాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘాలదేవి తెలిపారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో పశు వైద్యశాల ఆవరణ వద్ద గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఎంపీపీ గంజిమల రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ పశు పోషకులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువులకు ప్రభుత్వం అందించే ఉచిత టీకాలు వేయించుకోవాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ వైద్యులు బి ఆర్ శ్రీనివాసన్ మాట్లాడుతూ నెల రోజులు పాటు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాలు అన్ని పశు వైద్యశాల నందు జరుగుతాయని ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్, మండల బిజెపి అధ్యక్షుడు గోలిశెట్టి వాసు, వార్డ్ మెంబర్ పూలపల్లి రవికుమార్, రైతులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుల పిజిఆర్ఎస్‌కు 48 ఫిర్యాదులు

**– తక్షణమే పరిష్కరించాలని ఎస్పి ప్రతాప్ శివ కిషోర్ ఆదేశం**



**ఏలూరు,మేజర్‌న్యూస్** : జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో జిల్లాఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, అదనపు ఎస్పీఎన్. సూర్య చంద్రరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణలో పారదర్శకత పూర్తిగా‘పేపర్‌లెస్’పద్ధతిలో నిర్వహించబడింది. ప్రజలు తమ విలువైన సమయాన్ని, డబ్బును వృథా చేయకుండా నేరుగా తమ సమీప సబ్–డివిజన్,సర్కిల్ పోలీసు అధికారులకు అంద చేయవచ్చని ఎస్పీ తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు చేయాలనుకునే వారు https://meekosam.ap.gov.in వెబ్‌సైట్‌ను ఉపయోగించు కోవచ్చని సూచించారు. ఫిర్యాదులస్థితిని తెలుసుకోవడానికి 1100 టోల్–ఫ్రీ నెంబర్‌ను సంప్రదించ వచ్చని అన్నారు. మొత్తం 48 ఫిర్యాదులు అందగా, వాటిలో ఎక్కువగా భూవివాదాలు,కుటుంబ తగాదాలు, మోస పూరిత లావాదేవీలకు సంబంధించినవి అందినవి. ఎస్పీ ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని, సదరు ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ చేసి నివేదికలను సమర్పించవలసినదిగా క్రింది అధికారులకు తగిన సూచనలు సలహాలు,ఆదేశాలు ఇచ్చారు. ఈ పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుదారులకు ఏలూరు శ్రీ సత్య సాయి సేవా సంఘం వారు భోజన ఏర్పాట్లు చేశారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయ నిధి : ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్** : పేదల ఆరోగ్యం సంక్షేమం కూటమి ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత అని శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. సోమవారం బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు చిర్రి బాలరాజు సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం గురించి శ్రద్ధ చూపలేదని ఆరోపించారు. పేద కుటుంబాలు చికిత్స కోసం డబ్బులు లేక ఇబ్బందులు పడాల్సి వచ్చిందని కానీ కూటమి ప్రభుత్వం పేదల గుండె చప్పుడుగా అడుగులు వేస్తోందని అన్నారు. పేదల ఆరోగ్యం, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందనితెలిపారు .నియోజక వర్గంలోని 23 మంది లబ్ధిదారులకు రూ.19 లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రతి లబ్ధిదారు వైద్య చికిత్సకు నేరుగా ఉపయోగించుకునే విధంగా ప్రభుత్వం ఈ నిధులు అందజేస్తోందని వివరించారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క పేద కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తామని అన్నారు.

# ఆధార్ కార్డుల కోసం సీతారాంపురంలో ధర్నా



**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్**:మండలంలోని సీతారాంపురం సౌత్ ఎస్‌టి కాలనీలో నివాసముంటున్న యానాదులకు ఆధార్ కార్డులు చేయాలని స్థానిక ఎస్టి కాలనీవాసులు సోమవారం గ్రామ సచివాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ అసలు ఆధార్ కార్డు లేని వాళ్ళు 19 మంది, అడ్రస్ మార్చవలసిన వారు 12 మంది, ఇంటి పేర్లు మార్చవలసిన వారు 15 మంది ఈ విధంగా సుమారు 50 మంది వరకు ఉన్నారని అన్నారు. ఆధార్ కార్డుల్లో అడ్రస్సులు సక్రమంగా లేకపోవడం, పిల్లలకు కొత్త ఆధార్ కార్డులు లేకపోవడం వల్ల అనేక సంక్షేమ పథకాలు తమకు అందటం లేదని వారు తెలిపారు. సమాజంలో అట్టడుగునా జీవిస్తున్న యానాదుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని వారు అన్నారు. గ్రామంలోనే ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసి మాకు ఆధార్ కార్డుల సమస్యను పరిష్కరించాలని కోరారు. అనంతరం స్థానిక సచివాలయం కార్యదర్శి మండల యుగంధర శ్రీనివాస్,వీఆర్వో కె. నాగేంద్ర కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏనిగేటి చెంచయ్య, రాచగిరి ఎస్తేరు, సట్టేటి రమణ, కొండేటి రమణ, ఈగ నాగమ్మ, మేకల దావీదు, రాచగిరి సువార్త రాజు తదితరులు పాల్గొన్నారు.


# జడ్‌పిలో పలువురికి పదోన్నతులు



**– నియామక ఉత్తర్వులు అందిచిన జడ్‌పి చైర్ పర్సన్**

**ఏలూరు,మేజర్ న్యూస్** : తాను జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నానని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో,వివిధ జిల్లాలో పనిచేయుచున్న ఎఓలుగా, డిప్యూటి ఎంపిడిఓలుగా 13 మందికి పదోన్నతి ఉత్తర్వులను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం అందించారు. ఈ సందర్భంగా ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ తాను పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే కారుణ్య నియామకాల ఫైల్ పై తొలి సంతకం చేశానన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యంగా ఏళ్ల తరబడి ప్రమోషన్లకు నోచుకోని పంచాయితీ రాజ్ శాఖ కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో ఉప ముఖ్యమంత్రి ,పంచాయితీ రాజ్ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తో ఇప్పుడు ఎంపిడిఓలకు డిఎల్‌డిఓగా ,ఎఓలకు,డిప్యూటి ఎంపిడిఓలకు ఎంపిడిఓలుగా ప్రమోషన్లు ఇస్తున్నందుకు నాకు ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఇప్పటివరకు 87 మందికి పదోన్నతులు కల్పించామని, ఇందులో ఎఓలుగా 27 మంది,సీనియర్ అసిస్టెంట్‌లుగా 31 మంది, జూనియర్ అసిస్టెంట్‌లుగా ఆరుగురు, రికార్డ్,లైబ్రరీ,ల్యాబ్ అసిస్టెంట్‌లుగా 23 మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించినట్లు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి మాట్లాడుతూ ఈ పదోన్నతులు ఉద్యోగుల ఉత్సాహాన్ని పెంపొందించడమే కాకుండా, కార్యాలయ పనితీరులోనూ పాజిటివ్ మార్పులకు దారితీస్తాయి అని అభిప్రాయపడ్డారు.

# పరిమితికి మించి ప్రయాణికులను చేరవేస్తే చర్యలు



**నరసాపురంరూరల్, మేజర్ న్యూస్** : మాధవాయ పాలెం ఫెర్రీని సోమవారం ఎంపీడీవో వీరభద్ర రావు తనిఖీ చేశారు. పంటులో పరిమితికి మించి ఎక్కువ మందిని ఎక్కించుకుంటున్నారనే ఆరోపణలో రావడంతో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. నిర్వాహకుల లైసెన్స్‌ను చూసి, లైఫ్ జాకెట్స్ ఉపయోగించవలసినదిగా ఆదేశించారు. పరిమితికి మించి ప్రయాణికులను చేరవేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది జరగకుండా భద్రత చర్యలు తీసుకోనవలసినదిగా నిర్వాహకులను ఎంపీడీవో ఆదేశించారు.

# వైద్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**– జిల్లా వైద్యఆరోగ్య శాఖా అధికారి డా.పి.జె.అమృతం**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబరు 2వ తేదీ వరకు రెండు వారాల పాటు స్వస్త్ నారి సశక్త్ అభియాన్( ఆరోగ్య వంతమైన మహిళ– శక్తి వంత మైన కుటుంబం) అను సమగ్ర ఆరోగ్య ప్రచార్ , సేవా కార్యక్రమం నిర్వహించ వలసినదిగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని జిల్లా వైద్యఆరోగ్య శాఖా అధికారి డా.పి.జె.అమృతం సోమవారం తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళలు ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేయడ మైనదని, కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలు మహిళలు ఆరోగ్య పై అవగాహన పెంచడం జరుగుతుందన్నారు. మహిళలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం, పోషకహారాన్ని ప్రోత్సహించడం, కుటుంబాలను స్వశక్తి చేయడం ఈ కార్యక్రమం లాభాలు వివరిస్తామని తెలిపారు. మహిళలు ఆరోగ్యం బలపడితే కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుందని,తల్లి ఆరోగ్యంగా ఉంటే తన పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారని మహిళా శక్తి సమాజ శక్తికి పునాది అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమం నినాదాలు తల్లి ఆరోగ్యం పిల్లలకు బలమైన భవిష్యత్,స్త్రీ శక్తి కుటుంబానికి సంతోషం అన్నారు. ఆరోగ్య అవగాహన– సమాజాభివృద్ధి ఆరోగ్య వంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి ఆధారం అన్నారు. ఆరోగ్య వంతమైన స్త్రీ అభివృద్ధి చెందిన సమాజానికి ఆధారం అన్నారు.

ఈ కార్యక్రమం నిర్వహణ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి,జిల్లా ఆసుపత్రుల కో ఆర్డి నేటర్ ,ప్రభుత్వ సర్వ జన ఆస్పత్రి సమన్వయంతో నిర్వహించాలని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ కమీషనరు ఆదేశాలిచ్చారని డిఎం అండ్ హెచ్ఓ అన్నారు.

# పామాయిల్ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి




**ఏలూరు,మేజర్ న్యూస్:** చనిపోయిన పామాయిల్ కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం 25 లక్షల ఎక్స్‌గ్రేష్య ప్రకటించాలని పామాయిల్ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం పామాయిల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం,ఆంధ్రప్రదేశ్ పామాయిల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పి.రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో 13 మండలాల్లో పామాయిల్ పంట విస్తారంగా పండుతుందన్నారు. పామాయిల్ తోటలపై ఆధారపడి పని చేస్తున్న కూలీల కుటుంబాలు దిన దిన గండంగా బ్రతకాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తోటల్లో పనిచేస్తున్న కార్మికులకు విద్యుత్ షాక్ తగిలి ప్రమాదలకు గురై ఈ కాలంలో సుమారు 8 మంది చనిపోయారనీ ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన కుటుం బాలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి నష్టపరిహారం అందలేదనీ మండిపడ్డారు. ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్న విద్యుత్ శాఖ అధికారులు స్పందించలేదని పేర్కొన్నారు. కానీ జిల్లా విద్యుత్ శాఖ నుండి చనిపోయిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం ఐదు లక్షల ఇస్తున్నామని ఆర్భాటంగా తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. జిల్లాలో ఏ ఒక్క కార్మికుడికి కనీసం ఒక రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. చనిపోయిన పామాయిల్ కార్మికుల ఒక్కొక్క కుటుంబానికి విద్యుత్ శాఖ అధికారులు 5 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంపీ మహేష్ యాదవ్ పామాయిల్ కార్మికులు సమస్యలను కూడా పరిగణలో తీసుకోవాలని వాళ్లకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ మాట్లాడుతూ పామాయిల్ కార్మికులకు ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు.అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు అధ్యక్షులు జె. హరీష్ జిల్లా నాయకులు ఎం.సత్యనారాయణ, కే. రాంబాబు, కే.శ్రీనివాస్, బి.వర్మ, ఎం లక్ష్మణ్, వెంకన్న తదితరులు నాయకత్వం వహించగా సుమారు 450 మంది కార్మికులు పాల్గొన్నారు.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తీవ్రమైన అనారోగ్యానికి గురై ఆస్పత్రి వైద్య ఖర్చులకు ఇబ్బంది పడే పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం వంటిదని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలం బి. కొండేపాడు గ్రామానికి చెందిన అరుగు సత్యవతికి రూ.23,920 లు, కస్పా పెంటపాడు గ్రామానికి చెందిన వీరాబత్తుల వెంకట మహాలక్ష్మి కి రూ. 37,378 లు, తాడేపల్లిగూడెం మండలం చిన్న తాడేపల్లి గ్రామానికి చెందిన నందమూరి సాయి లక్ష్మికి 1,62,000 లు సోమవారం ప్రభుత్వ విప్,బొలిశెట్టి శ్రీనివాస్ ఆయన కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దారిద్య రేఖ దిగువకు ఉన్న కుటుంబాలు తీవ్రమైన అనారోగ్య పరిస్థితుల్లో ఉండి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనే కుటుంబాలకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని అన్నారు.

# మన సంస్కృతీ వారసత్వాలకు ప్రతీక జాతీయ భాష హిందీ







ఏలూరు,మేజర్ న్యూస్ : స్థానిక సెయింట్ థెరెసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో నిర్వహించిన హిందీ భాషా దినోత్సవ వేడుకలలో కళాశాల ఉప ప్రధానాచార్యులు డాక్టర్ సిస్టర్ సునీల రాణి ప్రసంగించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందీ భాష చాలా సరళమైన భాష, దానిని నేర్చుకొని ప్రయోగించడం, మన సంస్కృతిని గౌరవించడమేనని అన్నారు. 1952 అక్టోబర్ నెలలో డాక్టర్ లక్ష్మణ స్వామి మొదలియార్ అధ్యక్షతన ఏర్పడిన మొదలియార్ కమిషన్ హిందీ తర ప్రదేశాల్లో హిందీ భాష అధ్యయనం ప్రాముఖ్యతపై తీర్మానం చేసిందని తెలియజేశారు.ఈ సందర్భంగా మొదటి సంవత్సరం విద్యార్థులు హిందీ భారత్ మాకి బింది అంటూ చేసిన నృత్యం అందరినీ అలరించింది. అనంతరం బీబీఎ మూడవ సంవత్సరం విద్యార్థిని కుమారి జ్ఞానీ జైన్ హిందీ ప్రాముఖ్యత,సమాజంపై హిందీ భాష ప్రభావం, హిందీ భాష ద్వారా ఉపాధి అవకాశాలపై చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జ్ఞాన దాయకంగా సాగింది.కార్యక్రమ నిర్వాహకులు హిందీ తెలుగు విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ వి మహాలక్ష్మి, అధ్యాపకులు వై అరుణ ఝాన్సీ రాణి,డాక్టర్ కే అరుణ,జానీ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ సునీలరాణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సిస్టర్ సుశీల, ఇతర అధ్యాపకులు అభినందించారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

# 24న జరిగే దళిత రణభేరికి వేలాది మంది తరలిరావాలి

**– బి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి ఏలూరి అశోక్ కుమార్**



**తణుకు మేజర్ న్యూస్ :** ఈ నెల 24న విజయవాడలో జరగనున్న దళిత రణభేరి భారీ ధర్నా కార్యక్రమానికి వేలాదిగా ప్రజలు తరలి రావాలని బిఎస్ పి రాష్ట్ర కార్యదర్శి ఏలూరి అశోక్ కుమార్ కోరారు. సోమవారం దళిత రణ భేరి కరపత్రాలను ఆయన విడుదల చేసారు ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా దళితుల పై దాడులు మాత్రం ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 20శాతం ఉన్న దళితులు ఓటుతో ఈ పాలకులకు బుద్ధి చెప్పాలని కోరారు. వై ఏస్ ఆర్ పార్టీ అధికారం లో ఉండగా శిరోమండనం,డాక్టర్ సుధాకర్ పై దాడి చీరాలలో కిరణ్ కుమార్ హత్య లాంటివి జరిగితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం లో ఏకంగా దళిత వాడలు పై దాడులు చేసి ఆడ మగ తేడా లేకుండా కొడుతున్నారన్నారు దళితులను పాలక వర్గాలు కేవలం ఓటుబ్యాంక్‌గా మాత్రమే చూస్తున్నాయి తప్ప మనుస్యులుగా చూడటం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆకాశపు బాలరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు ఆకుమర్తి ధనుం జయ్, న్యాయవాది రాపాక ప్రభాకర్, గుమ్మాపు వాసు,ఐనవల్లి రామారావు,నల్లి రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాకళాకారుడు రాఘవులకు జోహార్లు



**పెనుగొండ,మేజర్‌న్యూస్ :** ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని, తన గాత్రం, నటనతో ప్రజల హృదయాలను అలరించిన ప్రజాకళాకారుడు కే. రాఘవులు కి జోహార్లు తెలిపారు. ప్రజా సమస్యలను ఆవిష్కరించి, సామాజిక చైతన్యాన్ని కలిగించడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని సిపిఎం పెనుగొండ మండల కమిటీ నివాళులర్పించింది.

## వరద నీటిలో మృతి చెందిన చెన్నమ్మ,వరలక్ష్మి కుటుంబ సభ్యులకు పరామర్శ

**– ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** వరదలలో కొట్టుకుపోయి మృతి చెందిన చెన్నమ్మ, వరలక్ష్మి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించి ధైర్యం కల్పించిన ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, టిడిపి శ్రేణులు. మండలంలోని పూచికపాడు గ్రామానికి చెందిన పాలడుగుల చెన్నమ్మ,పచ్చిశాల వరలక్ష్మి మరి కొంతమందితో కలిసి చెన్నాపురం కూలి పనులకు శనివారం వెళ్లారు వారు తిరిగి వస్తుండగా ఇద్దరు మహిళలు ప్రమాదానికి గురై మృతి చెందారు. అందులో ఒకరి మృతదేహం లభించగా ఇంకొక మృతదేహాన్ని ఎన్‌డిఆర్‌ఎఫ్ టీంతో గాలిస్తున్నారు. సోమవారం మండల టిడిపి నాయకులు ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ వారి స్వగ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం ఆదుకుంటుందని ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. మండల పార్టీ అధ్యక్షులు సుంకవల్లి సాయి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉండవల్లి సోమసుందరం,ఎంపీటీసీ నాలి శ్రీను, వెలగల అజయ్, ఉండవల్లి కిరణ్, సుకవల్లి రాజేష్, గారపాటి శ్రీను, సోయం శేఖర్, వీరంకి పాపారావు, పోలుమోలు శివాజీ, గుడెల్లి లక్ష్మీనారాయణ,జాస్తి సత్తిబాబు,వెంకటేష్, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘన సత్కారం






**ఏలూరు రూరల్,మేజర్ న్యూస్ :** ఏలూరు రూరల్ మండలం మానూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేయుచు 32 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ వివిధ దశలలో ఎన్నో అవార్డులు అందుకుని, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకుని యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ తేరా ప్రసాద్‌ని సత్కరించారు. నూజివీడు, ఆగిరిపల్లి,ముసునూరు మండల శాఖలు సన్మానించి,అభినందనలు తెలిపారు. జిల్లా కార్యదర్శి ,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు పొందిన బత్తుల అనురాధ, పంతగాని వీర కోటి, కాసాని గాంగేయుడు సమక్షంలో నూజివీడు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొద్దుకోళ్ల బాబురావు, చెన్నకేశవులు ,ఆగిరిపల్లి మండల శాఖ పక్షాన అజరయ్య,ముసునూరు మండల శాఖ పక్షాన గుడిమల్లి రాంబాబు,పద్మ కిషోర్ నూజివీడు డివిజన్ ప్రధాన బాధ్యులు జివిఆర్ ఆధ్వర్యంలో,యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రాక్షి రవికుమార్,యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కన్వీనర్ బంటు మోహన్ రావు సన్మానించారు.

కాగా రాష్ట్ర ప్రభుత్వంచే ఉత్తమ ఉపాధ్యా యుడిగా అవార్డు అందుకున్న యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ తేరా ప్రసాద్‌ని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సన్మానించారు.

## యునైటెడ్ కాపు వనితాక్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్లకు సత్కారం



**నర్సాపురం, మేజర్ న్యూస్:** పనిపట్ల గౌరవం, పని యే దైవం అన్న మాటలకు తార్కాణం మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు ,జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి శిరిగినీడి అన్నారు.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి ,ఇంజనీర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం యునైటెడ్ కాపు వనితా క్లబ్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, ఇంజనీర్‌లు రేగులగడ్డ ఉమా అరుణా దేవిని,నంద్యాల లావణ్యాని సభ్యులు సన్మానించారు.

ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఇంజనీర్స్ డే సందర్భంగా ఇంజనీరింగ్‌లో నిష్ణాతులయిన మహిళామణులను సన్మానించడం ఎంతో ఆనందంగాను ,గర్వంగాను ఉందన్నారు. భవిష్యత్ తరాలు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వనితాక్లబ్ అధ్యక్షురాలు బండి స్వర్ణలత, కార్యదర్శి రంగినీడి భరణి, కోశాధికారి కొండేటి మణికర్ణిక, వైస్ ప్రెసిడెంట్ పుప్పాల ఉషాకమల తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆశీస్సులు అందరికీ ఉండాలి : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** గాయత్రీ దేవి అమ్మవారి ఆశీస్సులతో తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం వీకర్స్ కాలనీ గాయత్రీ దేవి అమ్మవారి 42వ దసరా మహోత్సవ ఆహ్వాన శుభ పత్రికను ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాయత్రీ దేవి ఆలయంలో సాంప్రదాయబద్ధంగా జరిగే దసరా ఉత్సవాలలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాయత్రీ దేవి ఆలయ కమిటీ సభ్యులు తాళ్ల రవికుమార్,గోక నారాయణరావు, వాలి సత్యనారాయణ, బుద్దాల రాజు, ఆరేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన వైసిపి నేత రఘురాం



**పెంటపాడు, మేజర్ న్యూస్ :** పెంటపాడు మండలం ఉమామహేశ్వరం గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని, కార్యకర్త కొల్లి వరప్రసాద్ హఠాత్తుగా మరణించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రై తు విభాగం (ఆక్వా కల్చర్) వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డీ రఘురాం నాయుడు వారిని పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యాన్ని నింపి, ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. రఘు రామ్ వడ్డీ తో పాటు కొల్లి దానియేలు, మద్దుకూరి చౌదరి,ఉప్పలపాటి శ్రీను, పునుకు పుల్లయ్య, గొర్రెల శ్రీను,మాకరాజు సతీష్, దాసిబాబు వింజమూరు శ్రీనివాస్ మాజీ సర్పంచ్ ధారపరెడ్డి శ్రీను,తానేటి అజయ్, కొండుబోయిన కృపావరం, కొనకళ్ళ వెంకటేష్, కార్యకర్తలు పాల్గొనారు.

# కూటమి ప్రభుత్వంతోనే దళితులకు న్యాయం

**- ఎమ్మెల్యే కామినేని పై లేనిపోని ఆరోపణలు చేయొద్దు**



**కైకలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిధిలోని మండల కేంద్రం నందుగల, సీతారామ ఫంక్షన్ హాల్ నందు, ఈ నెల 5వ తారీఖున కైకలూరు పంచాయతీ పరిధిలోని దానగూడెంలో జరిగిన,దళిత యువకులపై దాడిని రాజకీయం చేస్తున్నారంటూ, సోమవారం స్థానిక కూటమి దళిత నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, దళిత నాయకులు మాట్లాడుతూ వ్యక్తుల మధ్య జరిగిన గొడవను కులాలకు ఆపాదిస్తూ, ప్రతిపక్షం వారు తమ ఉనికిని చాటుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని, దానిలో భాగంగా, స్థానిక కైకలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న, మృదుస్వభావి కామినేని పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, కులాలకు అతీతుడు కామినేని అని తెలియజేస్తూ, దాన గూడెంలో జరిగిన ఘటనకు బాధ్యులైన వారిని చట్టపరంగా అదుపులోకి తీసుకోవడం జరిగిందని, కూటమి ప్రభుత్వంతోనే దళితులకు న్యాయం జరుగుతుందని నిరూపితం అయిందని,గత ప్రభుత్వంలో స్థానికంగా మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు దళితుల ఓట్లతో గెలిచి ,దళితులను అనేక ఇబ్బందులు గురి చేశారని,ఆ విషయం ఇంకా దళితులు మర్చిపోలేదని, దళితులను పావులుగా వాడుకోవద్దని ఆయనకు హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో కూటమి దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుడు కొల్లి బాబీని అరెస్ట్ చేయాలి

**- లేకుంటే దళిత సంఘాలచే మూకుమ్మడి ఆందోళన**

**- సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేయడం దారుణం**

**: మాజీ ఎంపి హర్ష కుమార్**



**కైకలూరు, మేజర్ న్యూస్,** ఈనెల 5న దానగుడెం యువకులపై జరిగిన దాడిని మాజీ ఎంపీ హర్ష కుమార్ ఖండించారు.దానగూడెం గ్రామంలో గాయపడిన యువకులను ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. హర్ష కుమార్ మీడియాతో మాట్లాడుతూ వినాయక నిమర్జనంలో యువకులపై దాడి చేసిన వారిలో ప్రధాన నిందితుడిని తప్పించే ప్రయత్నం చేస్తున్నారు పోలీసు శాఖ వారు అతనిని ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు.దాడికి ముఖ్య కారకుడైన జనసేన నాయకుడు కొల్లి బాబిని అరెస్టు చేయకపోతే చలో దానగుడెం కార్యక్రమం చేపడతామని రోడ్డు మీదకు వచ్చి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కొల్లి బాబిని అరెస్ట్ చేయాలని దళితులు నిరసన చేస్తుంటే పోలీసులు లాఠీ చార్జి చేయడం బాధాకరమని అన్నారు. ఇదే విధముగా దళితులపై దాడులు చేస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే కైకలూరు సర్పంచ్ దళిత మహిళ దానం మేరీ నవరత్నకుమారి ని పదవి నుండి తప్పించి చెక్ పవర్ రద్దు చేయడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకుడు సేవా నాగ జగన్ బాబురావు, దళిత నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి కబడ్డీ ఆటగాళ్లు ఎంపిక





**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల యందు జిల్లాస్థాయి పురుషుల,మహిళల కబడ్డీ ఆటగాళ్లు ఎంపిక ప్రక్రియ పూర్తయిందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి యలమరెడ్డి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు 50 సంవత్సరాల అనుభవజ్ఞులు రామకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి ఎంపిక ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరించామని తెలియజేశారు. మారిన విధానాల ప్రకారం మహిళా విభాగంలో 14 మంది బాలుర విభాగంలో 14 మందిని జిల్లాలోని అన్ని ప్రాంతాలకు చెందిన వారిని ఎంపిక చేసినట్లు తెలియజేశారు. వీరందరూ ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు విజయవాడ దగ్గర గల గొల్లపూడి ప్రాంతంలో నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పశ్చిమగోదావరి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తారని తెలియజేశారు. ఈ ఎంపికలో సీనియర్ కబడ్డీ ఆటగాళ్లు కే ప్రసన్నకుమార్, కల్లపల్లి శ్రీను, జి శ్రీకాంత్ సహాయ సహకారాలు అందించారని నిర్వాహకులు తెలియజేశారు.

## నడక వల్ల ఎన్నో లాభాలు : డాక్టర్ విజయలక్ష్మి



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెంలోని ఎయిర్ స్ట్రిప్ మహిళా వాకర్స్ అసోసియేషన్ వారు నడకతో గల లాభాలు తెలియజేశారు. నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎయిర్ స్ట్రిప్ మహిళా వాకర్స్ అధ్యక్షురాలు డాక్టర్ వనచర్ల విజయలక్ష్మి అన్నారు. స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని హేమగిరిపాఠశాల విద్యార్థులు, మహిళా సభ్యులు, ఉపాధ్యాయులు మారథాన్ నడక నిర్వహించారు. విద్యార్థులు ఆరోగ్య సూత్రాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజల్లో నడకపట్ల ఆసక్తి పెంచాలని నడక వల్ల సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని నడకతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కె. మేరీ వజ్రమ్మ, కుంట్ల కనకదుర్గ, కె. రామలక్ష్మి ఆర్. ఉదయ్ కుమారి, ఎం. చంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీల బలోపేతానికి కృషి చేయాలి





– త్రిసభ్య కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే రాధాకృష్ణ

**తణుకుమేజర్‌న్యూస్** : సొసైటీలు అందించే సేవలు రైతులకు ఉపయోగకరంగా ఉంటున్నాయని వీటిని మరింత బలోపేతం చేసే దిశగా త్రిసభ్య కమిటీలు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధా కృష్ణ అన్నారు. సోమవారం కూటమి కార్యాలయంలో ఏర్పాటు చేసిన తణుకు నియోజకవర్గంలోని 22ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో ఇప్పటికే త్రిసభ్య కమిటీ సభ్యులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ గతంలో సొసైటీల్లో అవకతవకలు జరిగేందుకు అవకాశం ఉండేదని,ముఖ్యంగా నిధుల దుర్వినియోగం జరిగే అవకాశం ఉండేదని, ఇలాంటి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత త్రిసభ్య కమిటీలు నియమించడం జరిగిందన్నారు.నియోజకవర్గంలోతేతలి, తూర్పువిప్పర్రు, రాపాక సొసైటీల్లో నిధుల దుర్వినియోగం కావడంతో నిర్వీర్యం అయిపోయాయని చెప్పారు. గతంలో విజయవాడకు చెందిన కేఎన్‌ఆర్ ఇండియా సంస్థ ద్వారా సొసైటీకు సరఫరా చేసిన పరికరాలు మూలకు చేరాయని గుర్తు చేశారు.సొసైటీల ద్వారా విరివిగా రుణాలు ఇచ్చిన రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మురళీకృష్ణ,జిల్లా రిజిస్ట్రార్ ఆరిమిల్లి శ్రీనివాస్,తణుకు ఏఎంసీ ఛైర్మన్ కొండేటి శివ, సొసైటీ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఏడిగా పదోన్నతి పొందిన డిపిఆర్ఓకు సత్కారం



**ఏలూరు,మేజర్‌న్యూస్** : సమాచార శాఖలో జిల్లా పౌర సంబంధాధికారిగా పనిచేస్తూ పదోన్నతిపై అసిస్టెంట్ డైరెక్టర్ గా రాజమండ్రికి బదిలీ ఐన ఆర్.వి.ఎస్. రామచంద్రరావు కు స్థానిక డిపిఆర్ఓ కార్యాలయంలో సోమవారం ఏపియుడబ్ల్యూజె ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఉమ్మడి ప.గో.జిల్లాలో రామచంద్రరావు చేసిన అవిరళ కృషిని పలువురు సీనియర్ జర్నలిస్టులు ప్రస్తావించి రాజమండ్రి జిల్లాలో కూడా జర్నలిస్టులకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.

# పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం పారదర్శకతతో ఉండాలి





– జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం,మేజర్‌న్యూస్** : జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తో పాటు డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి,డ్వామా పిడి డా.కెసిహెచ్ అప్పారావు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా,జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 219 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినందున అధికారులు ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయించి ఫిర్యాదుల నాణ్యమైన పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు.

**– అందిన దరఖాస్తులలో కొన్ని–**ఉండి మండలం, గోరింతోట గ్రామానికి చెందిన ముదిండి సారమ్మ తాను చిన్నతనం నుండి వికలాంగురాలునని, సొంత ఇల్లు కూడా లేదని,ప్రస్తుతం ఎన్టీఆర్ భరోసా వికలాంగ పెన్షన్ రూ.6 వేలు తీసుకుంటున్న అన్నారు.జీవనం కడు దుర్భరంగా ఉందని దయచేసి 15 వేల రూపాయలు పించం మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు.వీరవాసరం మండలం బాలేపల్లి గ్రామానికి చెందిన వీరవల్లి విజయ్ కుమారి తాను 16 సంవత్సరాల నుండి ఇదే గ్రామంలో నివసిస్తున్నానని ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఇంటి స్థలం మంజూరు కాలేదని, ఇంటి స్థలంమంజూరు చేయాలని అర్జీని సమర్పించారు. భీమవరం మండలం మత్స్యపురి గ్రామానికి చెందిన కురెళ్ళ శేష వేణి అర్జీని సమర్పిస్తూ,తనకు 1.26 సెంట్లు భూమి మాత్రమే ఉందని,ఆన్లైన్లో 12 ఎకరాలుగా చూపుతున్నదని దయతో సరి చేయవలసిందిగా వినతి పత్రం సమర్పించారు. అత్తిలి మండలం ఉనికిలి గ్రామానికి చెందిన శీలం సత్యనారాయణ తాను గతమూడు సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతున్నానని, వికలాంగ ధ్రువీకరణ పత్రం కూడా పొంది యున్నానని దయచేసి వికలాంగ పింఛను మంజూరు కోరుతూ అర్జీ సమర్పించారు.వీరవాసరం మండలం అండలూరు గ్రామానికి చెందిన మరిడి యజ్ఞ శ్రీనివాస్ అర్జీ సమర్పిస్తూ తనకు 27 సెంట్లు భూమి ఉందని, ఆన్లైన్లో 3సెంట్లు మాత్రమే చూపిస్తున్నదని, దయచేసి తన పేరును 27 సెంట్లు భూమి నమోదు చేసి పాసుబుక్ ఇప్పించాలని కోరారు.పాలకోడేరు మండలం వెంద్ర గ్రామానికి చెందిన వీరవల్లి విజయలక్ష్మి అర్జీని సమర్పిస్తూ, నా కుమారుడు నన్ను మోసం చేసి నా ఇంటిని తన పేరు మీద మార్చుకుని తన్ను చూడటం లేదని,దయచేసి తన ఇంటిని తనకు ఇప్పించాలని కోరారు.

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక, పశ్చిమగోదావరి జిల్లా కమిటీ వినతి పత్రం సమర్పిస్తూ, విభిన్న ప్రతిభావంతుల హక్కుల పరిరక్షణ చట్టం 2016 పూర్తి స్థాయిలో అమలు చేయాలని, జీవో నంబర్ 43 ను రద్దుచేసి పాత సదరం సర్టిఫికెట్లు కొనసాగించాలని, విభిన్న ప్రతిభావంతులకు రెగ్యులర్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,స్వయం ఉపాధికి 50 శాతం సబ్సిడీతో బ్యాంకుల నుండి రుణాలు ఇప్పించాలని, విభజిత జిల్లాలలో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడి కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.సమావేశంలో డిపిఓ ఎం.రామనాథరెడ్డి,డి ఎం అండ్ హెచ్ ఓ జి.గీతా బాయి,డీఎస్ఓ ఎం.సరోజ మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, వయోవృద్ధుల సంక్షేమ ట్రిబునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**కొయ్యలగూడెం రూరల్ ,మేజర్‌న్యూస్** : ఎగువ ప్రాంతాల నుండి వర్షపు నీరు చెరువుల్లోకి చేరి కాలువలు ద్వారా పల్లపు ప్రాంతమైపు ప్రవహిస్తున్నాయని అప్రమత్తుతో ధైర్యంగా ఉండాలని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట రవి కోరారు. కొయ్యలగూడెం మండలం బోడుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంకాల గూడెం గ్రామం ఎస్సీ కాలనీలోకి ఇళ్లల్లోకి నీరు చేరుకోవడంతో కాలనీజలమయమైన మురుగునీరు ప్రవహించే మార్గం లేనందున, స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. రాత్రి వేళలో విషపురుగులు ఇళ్లల్లోకి సంచరిస్తున్నాయని తెలియజేశారు. విషయం తెలుసుకున్న జనసేన ,టిడిపి, పార్టీల నాయకులు అంకాల గూడెం ఎస్సీ కాలనీలోకి వెళ్లి లోతట్టు ప్రాంతమైన ఇళ్లను పరిశీలించి నీరు నిలిచిపోవడంతో తక్షణమే జెసిబి సహాయంతో కాలువలో ఉన్న తూడును తొలగించడం జరిగింది. అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వర్షపు నీరు చెరువులలో చేరి కాలువల ద్వారా ఇళ్లల్లోకి చేరుతున్నాయని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజా శ్రేయస్సు కోసమే కుటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గంగిరెడ్ల మేఘాలదేవి, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు జక్కు శ్రీనివాస్, కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్, ఎంపీడీవో కిరణ్ కుమార్, పరింపూడి పంచాయతీ కార్యదర్శి సురేష్, బోడిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ కడకట్ల గడ్డియ్య, ఏపూరి సతీష్, కంకిపాటి వంశీ, ఆర్ ఐ మణి దివ్య, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మార్టేరు లో దోమల నివారణ చర్యలు



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్** : మార్టేరులో దోమలను నివారించేందుకు దోమల మందు ఇళ్ల వద్ద స్ప్రే చేయడం జరిగిందని దీనివల్ల ప్రజలు అనారోగ్య బారిన పడకుండా దోమలు బెడద నుంచి తప్పించుకోవచ్చు అని మార్టేరు బూత్ కన్వీనర్ పిసిని అప్పలనాయుడు అన్నారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## భూముల సమస్యలు పరిష్కరించండి : 'దేశం' ఇన్చార్జి రామరాజు



**నర్సాపురం, మేజర్ న్యూస్** : ఒకరు భూమి మరొకరికి, ఎక్కువ, తక్కువగా చూపెడుతున్న అడంగల్‌లో మార్పులు చేసి సంబంధిత వ్యక్తులకు భూములను అప్పజెప్పేలా చర్యలుతీసుకోవాలని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు కోరారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవో దాసి రాజుకు ఆయన వినతిపత్రం అందజేశారు. మొగల్తూరు మండలం సేరేపాలెం గ్రామానికి చెందిన దూసనపూడి నాగలక్ష్మి కి మొగల్తూరులో భూమి ఉన్నదని, అసలు భూమికంటే తక్కువగా ఉన్నదని దీనిని సరిచేయాలని కోరారు. రి సర్వే పేరుతో రాష్ట్రవ్యాప్తంగా భూముల సర్వే జరుగుతుందని అసలైన వారసులకు, దస్తావేదు ప్రకారం భూములు అప్పగించవలసిన బాధ్యత అధికారులపై ఉందని రామరాజు అన్నారు. నియోజకవర్గంలో పారదర్శకంగా భూముల సర్వే చేసి అర్హులకు అందజేయాలని లబ్ధిదారుల తరపున ఆయన వినతి పత్రం అందజేశారు.